జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం | 29 | జనవరి | 2025 ◆ పేజీలు : 9



## వసతి గృహాలలో స్టోర్ రూములను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

- పెద్దవూర బాలికల గిరిజన సంక్షేమ వసతి గృహం ఆకస్మిక తనిఖీ
- నిర్వహణ సరిగా లేకపోవడంపై స్టోర్ ఇన్చార్జ్, వార్డెన్ పై ఆగ్రహం



2 లో...



# కాంగ్రెస్ పాలనలో... ఓట్లప్పుడే రైతు భరోసా

- స్థానిక ఎన్నికలు ముగియగానే.. రైతు భరోసా బంద్!
- మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే
- వేధింపులకు గురిచేస్తున్న పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం
- కేసీఆర్ 11 విడతల్లో రూ. 73 వేల కోట్లు రైతుబంధుగా ఇచ్చారు
- మంత్రి కోమటిరెడ్డికి దమ్ముంటే గడియారం సెంటర్ లో మీటింగ్ పెట్టి మాట్లాడాలి
- ధాన్యం దిగుబడిలో నల్లగొండ జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలిపింది కేసీఆర్
- నల్లగొండ రైతు మహాధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- విజయవంతమైన బిఆర్ఎస్ రైతు మహా ధర్నా
- తరలివచ్చిన ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** నల్లగొండ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వ ర్యంలో మంగళవారం నిర్వహించిన రైతు మహాధర్నా కార్యక్రమం విజయవంతమైంది. ఈ ధర్నా కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించిన మాజీ ప్రజా ప్రతిని ధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ ధర్నాకు ముఖ్యఅతి థిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకున్న కేటీఆర్ తొలిత స్థానిక ఎన్జీ కళాశాల వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గడియారం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అబద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఓట్లప్పుడే రైతు భరోసా గుర్తు వస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికలు ముగియగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరో సాను నిలిపివేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక సారి రైతు భరోసా డబ్బులు వేస్తే ఇప్పుడు మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల కోసం డ్రామాలాడుతు న్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో 11 విడతలుగా రైతుబంధు పథకం కింద రైతుల అకౌంట్లలోరూ. 73 వేల కోట్లను వేసినట్లు గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ అంటే వైఎస్ఆర్ అని, రైతుబంధు అంటే కేసీఆర్ అని గుర్తొస్తారని చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్

మిగతా 2 లో...

## యూరియాను బ్లాక్ లో అమ్మితే ఫర్టిలైజర్ షాపుల లైసెన్సులు రద్దు చేస్తాం

- కృత్రిమ కొరత సృష్టించవద్దు
- జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదు
- అవసరమైనంత మేర యూరియా జిల్లాలో అందుబాటులో ఉంది
- కలెక్టర్ ఇలా త్రిపాఠి



2 లో...

## ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన ప్రసూతి సేవలు అందించాలి

- సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇవ్వాలి
- విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- మెను ప్రకారం విద్యార్థులకి భోజన సౌకర్యం కల్పించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




2 లో...

# విద్యార్థులు బాగా చదువుకుని సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలి..

**--జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

విద్యార్థులు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. మంగళవారం నల్గొండ జిల్లా, కనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జడ్పీహెచ్ఎస్ లో చేపట్టిన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లను ఆమె తనిఖీ చేసిన అనంతరం తొమ్మిదవ తరగతి, పదవ తరగతి విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి వారితో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానంలో నిలవాలని ఆమె అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని నూతన భవనం నిర్మాణంతోపాటు, కేజీబీవీ పాఠశాల నూతన భవనాన్ని సైతం పూర్తి చేయాలని, త్వరలోనే టెండర్లు పిలవడం జరుగుతుందని ఆమె తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఇటీవల వైద్య ఆరోగ్య కేంద్రానికి పంపించిన సామాగ్రిని అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ పద్మ తదితరులు ఉన్నారు.

# వసతి గృహాలలో స్టోర్ రూములను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలోని స్టోర్ రూములతో పాటు, కిచెన్, డైనింగ్ లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, పెద్దవూర మండల కేంద్రంలోని బాలికల గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని సౌకర్యాలు, టాయిలెట్స్, డార్మెటరీ అన్నిటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ ను తనిఖీ చేయగా స్టోర్ రూమ్ లో పరిశుభ్రత లేక పోవడం పై స్టోర్ ఇన్చార్జి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట సామాగ్రిని పరిశుభ్రంగా ఉంచాలని, ఎలాంటి పురుగులు, చీడపీడలు పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైనింగ్ లతో పాటు, స్టోర్ రూమ్స్ అన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. డార్మెంటరీ తనిఖీ సందర్భంగా విద్యార్థులకు కేవలం మంచాలు మాత్రమే ఉండగా, ఎలాంటి పరుపులు లేక పోవడంపై తన దృష్టికి ఎందుకు తెలేదని వార్డెన్ ను ప్రశ్నించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్య ఆరోగ్య కేంద్రంలోని అన్ని రిజిస్టర్లను, వార్డులను తనిఖీ చేశారు. నూతనంగా నిర్మాణం చేపట్టిన పీహెచ్ సి భవన నిర్మాణాన్ని మార్చిలోపు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. పెద్దవూర తహసిల్దార్ సరోజిని, గిరిజన సంక్షేమ హాస్టల్ సంక్షేమ అధికారి తదితరులు ఉన్నారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు.

# కాంగ్రెస్ పాలనలో "ఓట్లప్పుడే" రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి...)

ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారని, ఆ కుట్రలో భాగంగానే కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతుబంధు పథకాన్ని బందు చేయాలని యత్నిస్తున్నారని ఆరోపించారు.

**ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మరో మారు నల్లగొండ వేదిక కావాలి...**

అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15000 ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎకరానికి రూ.12000 మాత్రమే ఇస్తానని మోసం చేస్తున్నాడని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఇప్పటివరకు ఒక్కొక్క ఎకరానికి రూ.17,500 బాకీ ఉందని, ఆడబ్బు చెల్లించాలని కాంగ్రెసు రైతులు నిలదీ యాలని పిలుపునిచ్చారు. సాయుధ తెలంగాణ పోరాటంలో నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించిందని, రైతు సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మరోసారి నల్లగొండ జిల్లా వేదికగా మారాలని అన్నారు.

**కాళేశ్వరంతో నల్లగొండ జిల్లా సస్యశ్యామలం...**

నీళ్లు లేక తీవ్ర కరువుతో అల్లాడిన ఉమ్మడి నల్లగొండ జిల్లాను కాళేశ్వరం ప్రాజెక్టుతో సస్యశ్యామలమైన జిల్లాగా మార్చిన గొప్ప నేత కేసీఆర్ అని కొనియాడారు. ఈ ప్రాజెక్టు నీటితో టేయిలాండ్ ప్రాంతాలైన తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు. రుణమాఫీ పేరుతో ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం రైతులకు రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని శాసనసభలో సవాలు విసిరినా రేవంత్ రెడ్డి తోకముడిచారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లి, లేదా కొడంగల్ నియో జకవర్గాలకు వెళ్లి రైతులతో బహిరంగ విచారణ చేద్దామని నూటికి నూరు శాతం రుణమాఫీ జరిగిందంటే తాను రాజకీయ సన్యాసానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. శాసనసభ ఎన్నికల ముందు కేసీఆర్ రైతులకు రైతుబంధు చెల్లించేందుకు రూ.7600 కోట్లు అకౌంట్ లో సిద్ధంగా ఉంచితే కెసీఆర్ కు ఎక్కడ ఓట్లు పడతాయోనన్న దుర్బుది తో ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేసి రైతు బంద్ ను ఆపేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు.

**రుణమాఫీని కుదించిన ప్రభుత్వం...**

రైతు రుణమాఫీకి మొదట రూ.49,500 కోట్లు అవసరమని చెప్పిన ప్రభుత్వం దానిని రూ.26 వేల కోట్లకు తగ్గించిందని, ఇందులో కేవలం రూ. 12 వేల కోట్ల రూపాయలను మాత్రమే చెల్లించిందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో కేవలం 25 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిందని కేటీఆర్ అన్నారు. జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరాచకాలు పెరిగాయని కేటీఆర్ అగ్రహం వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై పోరాటం చేస్తున్న కంచర్ల భూపాల్ రెడ్డి ని కోమటిరెడ్డి అరెస్టు చేయించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి కి దమ్ముంటే గడియారం సెంటర్ లో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు చేసిన మేలు ఏంటో ప్రకటించాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

**అక్రమ కేసులు బనాయిస్తున్న పోలీసులు...**

కాంగ్రెస్ నాయకుల ఒతిళ్లతో బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు అక్రమ కేసులను బనాయిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. పోలీసులు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఆరు హామీలు అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రజల నుండి దరఖాస్తులను తీసుకుంటూ కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో ఎవరూ ఆనందంగా లేకున్నా కేవలం జిరాక్స్ సెంటర్ల యజమానులు మాత్రం ఆనందంగా ఉన్నారని కేటీఆర్ చలోక్తి విసిరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మహ్మూద్ అలి, నిరంజన్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మాజీ స్పీకర్ మదుసూదనాచారి, ఎమ్మెల్సి ఎంసి కోటిరెడ్డి, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక రెడ్డి, మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, రసమయి బాలకిషన్, గొంగిడి సునీత, భాస్కరరావు, బొల్లం మల్లయ్య యాదవ్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, నోముల భగత్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బీఆర్ఎస్ నేతలు చెరుకు సుదాకర్, కంచర్ల క్రిష్ణారెడ్డి, గొంగిడి మహేందర్ రెడ్డి, కంచర్ల రామక్రిష్ణారెడ్డి, క్యామ మల్లేష్, ఎనుగుల రాకేష్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, ఒంటెద్దు నర్సింహ్మా రెడ్డి, నిరంజన్ వలి, వాడ కిషన్ రెడ్డి, చకిలం అనిల్ కుమార్, తండు సైదులు గౌడ్, పాల్వాయి ప్రవంతి, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, రాంచందర్ నాయక్, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, దూదిమెట్ల బలరాజ్ యాదవ్, మేడి రాజీవ్ సాగర్, పల్లె రవి కుమార్, రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, కడారి అంజయ్య, మందడి సైదిరెడ్డి, బోనగిరి దేవేందర్, కరీంపాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన ప్రసూతి సేవలు అందించాలి



*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాజ్యోతి ):*

ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన ప్రసూతి సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం నూతనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,కేజీబివి లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఫార్మసీ స్టోర్ రిజిస్టర్ ని పరిశీలించి ఏమైనా మందులు అవసరం ఉంటే ముందుగానే తెప్పించుకొని ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు.ల్యాబ్ టెక్నీషియన్ తో మాట్లాడుతూ హాస్పిటల్ కి వచ్చే వారికి ఎన్ని రకాల రక్త పరీక్షలు చేస్తున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఒపీ రిజిస్టర్ ని పరిశీలించి హాస్పిటల్ కి వచ్చే వారికి సిబ్బంది అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని అన్నారు.ఎ యన్ యం లతో మాట్లాడుతూ ఎంత మంది ప్రసూతి లు రిజిస్ట్రేషన్ చేపించుకుంటున్నారని అలాగే ఎంత మంది ప్రభుత్వ హాస్పిటల్ నందు వైద్య సేవలు పొందుతున్నారని అడిగి తెలుసుకొని ప్రజలలో అవగాహన కల్పించి ప్రభుత్వ హాస్పిటల్ నందు ప్రసూతి సేవలు పొందేలాగా చూడాలని అలాగే సిజేరియన్లు చేయకుండా సాధారణ ప్రసవాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్లకి,సిబ్బంది కి కలెక్టర్ సూచించారు.విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం నూతనకల్ మండలంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయం ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్టోర్ రూమ్ ని పరిశీలించి మధ్యాహ్నం విద్యార్థులకి వడ్డించే భోజనాన్ని పరిశీలించి మెను ప్రకారం విద్యార్థులకి భోజన సౌకర్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు.తదుపరి పదవతరగతి గదిలో జరుగుతున్న హిందీ క్లాస్ ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులను హిందీ సబ్జెక్ట్ పై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు అలాగే విద్యార్థుల చూసి రాత నోట్స్ ని పరిశీలించారు.విద్యార్థులు మార్చి లో జరగబోయే పదవతరగతి వార్షిక పరీక్షలో నూరు శాతం ఉత్తిర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.పాఠశాలలో పెండింగ్ లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు అసంపూర్తిగా ఉండటంతో సంబంధిత ఇంజనీరింగ్ అధికారితో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.కే జి బి వి లో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలియపర్చాలని సూచించారు.అంతకుముందు నూతనకల్ మండలం గుండ్లసింగారం లోని అంగన్వాడీ కేంద్రం,ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు.అంగన్వాడీ కేంద్రం లో మొత్తం ఏడు మంది ఉన్నారని నలుగురు హాజరు అయినారని,వారికి ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ కి అంగన్వాడీ టీచర్ వివరించారు.తదుపరి ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎక్కువ మంది పాఠశాలకి హాజరు అయ్యేలా ప్రజలకి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకి సూచించారు.విద్యుత్ సమస్య ఉందని కలెక్టర్ కి తెలియపర్చగా సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సూపర్ వైజర్లు చిన్ని,శ్రీలక్ష్మి స్టాప్ నర్స్ శైలజ,ల్యాబ్ టెక్నీషియన్ ఉష,యం యల్ హెచ్ పి లు శిరీష,మనీషా,దీపిక కేజీబివి ఉపాధ్యాయురాలు వీరలక్ష్మి, కవిత,జ్యోతి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కృష్ణవేణి,పద్మజ అంగన్వాడీ టీచర్ పద్మ,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూరియాను బ్లాక్ లో అమ్మితే ఫర్టిలైజర్ షాపుల లైసెన్సులు రద్దు చేస్తాం..

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

నల్గొండ జిల్లాలో ఫర్టిలైజర్ షాపుల దుకాణాల యజమానులు యూరియాకు కృత్రిమ కోరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె కనగల్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎవరైనా ఫర్టిలైజర్ దుకాణదారులు యూరియాను బ్లాక్ లో విక్రయించినట్లయితే ఆ షాపుల లైసెన్సులను రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. రైతులు సాగు చేస్తున్న భూముల వివరాల ఆధారంగా ఏ పంటకు ఎంత యూరియా అవసరమో అంతమేరకు సరఫరా చేయాలని చెప్పారు. యూరియా సరఫరా విషయంలో వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు గట్టి నిఘా ఉంచాలని, ఫర్టిలైజర్ దుకాణాలను తరచు తనిఖీ చేయాలని ఆమె ఆదేశించారు. ఫర్టిలైజర్ దుకాణాదారులు వారి వద్ద ఉన్న యూరియా నిల్వలను ఎప్పటికప్పుడు ప్రదర్శించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా యూరియాకు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా యూరియాకు సమస్యలు ఉన్నట్లు తెలిస్తే జిల్లా వ్యవసాయ అధికారి లేదా ఆయా మండలాల వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె రైతులకు సూచించారు. నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరతలేదని, అవసరమైనమేర యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కనగల్ ఫర్టిలైజర్ దుకాణంలో యూరియా నిల్వలను, సరఫరా వివరాలను కంప్యూటర్ ద్వారా ఆన్లైన్లో పరిశీలించారు.

# రైతు మహా ధర్నాకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు



**తిరుమలగిరి (సాగర్), జనవరి 28, (ప్రజాజ్యోతి):** నల్లగొండ జిల్లాలోని గడియారం సెంటర్ లో మంగళవారం నిర్వహించిన రైతు మహా ధర్నాలో మండలంలోని ఎల్లాపురం తండ నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ దేవు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అన్నారు. అబద్దాలతో అసమర్థ పాలన చేసి రాష్ట్రంలో కాలయాపన చేస్తుందని మండి పడ్డారు. రైతుబంధు వేయకుండా రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అనంతరం నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారి రైతు మహా ధర్నాకు విజయవంతం చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లాలు నాయక్, సర్మన్, రాజు నాయక్, శంకర్, శ్రీను, మోతీలాల్, అశోక్, రఘు, సలీం, రమేష్, బాబూరావు, శ్రీను నాయక్, ముని నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ప్రజలే ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారు

**★★6 గ్యారంటీలలో ఏ ఒక్కటి పూర్తి కాలేదు**

**★★అమలు కాని పథకాలతో ప్రభుత్వం పబ్బమ్ గడుపుతుంది**

**నల్లగొండ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్**



**నలగొండ జనవరి 28 (ప్రజా జ్యోతి)** నల్లగొండ పట్టణ కేంద్రంలో బిజెపి ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో బిజెపి నల్గొండ మండల అధ్యక్షులు బోగర్ అనిల్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు సంక్షేమ పథకాలు గాని 6 గ్యారంటీలు గాని ఎక్కడ అమలైనట్టుగా లేదని కేవలం ప్రజలను అభ్యపెట్టే విధంగా ప్రజలను మోసం చేసే దిశలో ప్రభుత్వ వైఖరి ఉందని ఆయన అన్నారు. ఆరు పథకాలలో కనీసం ఏ ఒక్క పథకం కూడా పూర్తి కాలేదు ఇలాంటి ప్రభుత్వం కేవలం పబ్బం గడుపుకోవడానికి మాత్రమే మోసపూరిత ఆలోచనలతో ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న జరిగిన అసెంబ్లీ మీటింగ్లో జనవరి 26న 4 పథకాలు ప్రారంభిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు కానీ నేటి వరకు ఒక పథకం కూడా అమలు కాలేదు ఇకనైనా రేవంత్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని ప్రవర్తించాలని ప్రజలను లేనిపోని మనోభావాలకు గురిచేసి విధంగా ప్రవర్తించవద్దని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రేపు జరగబోయే స్థానిక ఎన్నికలలో కేవలం లబ్ది పొందడానికి మాత్రమే గ్రామసభలు పెట్టి ఇందిరమ్మ కమిటీలను పెట్టి హరువులకు కాకుండా, అనహరువులకు పేర్లు పెట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా కాలయాపన చేస్తున్నారు. ఇలాంటి ప్రభుత్వంపై ప్రజలందరూ తిరుగుబాటు చేసే రోజు దగ్గరలోనే ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తిరందాసు కనకయ్య, బిజెపి మండల కార్యదర్శి మేకల అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యూ న్యూస్ రిపోర్టర్ రవిని పరామర్శించిన టీజేయు జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా

**జర్నలిస్ట్ రవి ని పరామర్శిస్తున్న టిజేయు నాయకులు**



**ఆలేరు,జనవరి 28(ప్రజా జ్యోతి):** ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు క్యూ న్యూస్(Q) రిపోర్టర్ ముల్లక్కల రవి కి ఇటీవల కంటి సర్జరీ జరగగా విషయం తెలిసిన వెంటనే మంగళవారం రోజు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ శానూర్ బాబా రవి ఇంటికి వెళ్లి పరామర్శిం చి,ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకుని రవికు మనో ధైర్యాన్ని చెప్పా రు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్, ఉపాధ్యక్షుడు వంగరి శివకుమార్ తదితరులు ఉన్నారు.

## 'కుమ్మరులకు రుణాలను మంజూరు చేయాలి'



**చిట్యాల జనవరి 28 ప్రజా జ్యోతి** బీసీ కార్పొరేషన్ ద్వారా కుమ్మరులకు రుణాలను మంజూరు చేయాలని కుమ్మర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాడూరు చంద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో మంగళవారం జరిగిన కుమ్మరి సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నామినేటెడ్ పదవుల్లో కుమ్మరులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సంఘం క్యాలెండర్ను ఆవిష్కరించారు. నీలకంఠం నరేశ్, రమేష్ పాల్గొన్నారు.

## పాఠశాలలో చెత్త చెదారం తొలగింపు

**నకిరేకల్ జనవరి 28 (ప్రజా జ్యోతి)** నకిరేకల్ పట్టణంలోని నాలుగో వార్డులోని ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని కాంగ్రెస్ పార్టీ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది సహకారంతో శుభ్రం చేయించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది ఉన్నారు. మంచినీటి కోసం చర్యలు తీసుకుంటాం...నకిరేకల్ మున్సిపాలిటీ లో మంచినీటి కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు మంగళవారం పట్టణంలోని తొమ్మిదో వార్డులో పబ్లిక్ వాటర్ ఇండ్లలోకి సరఫరా కావడం కాకపోవడంతో ఆ ప్రాంతంలో మునిసిపల్ చైర్మన్ పరిశీలించి పైప్ లైన్ సరి చేయాలని వాటర్ సరఫరా సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట ఫిట్టర్ ఇబ్రాహీం, పంప్ ఆపరేటర్ సుధాకర్ ఉన్నారు.



## ఈనెల 31న తిమ్మాపురం ( జాన్ పహాడ్ సైదులు ) దర్గా ఉర్సు ఉత్సవాలు



**దామరచర్ల, జనవరి 28, ( ప్రజాజ్యోతి ):** దామరచర్ల మండలంలోని తిమ్మాపూర్ శివారులో ఉన్న ( జాన్ పహాడ్ సైదులు ) దర్గా ఉత్సవాలు ఈనెల 31న నిర్వహించనున్నట్లు దర్గా ముజావర్ రావుల జానీ మియా, ఎస్ కె బాషా లు మంగళవారం తెలిపారు. తిమ్మాపురం శివారులో కొన్ని ఏళ్ళ గా దర్గాను ఏర్పాటు చేశారు. దేశంలోని ప్రముఖ దర్గాలను పోలిన నమూనాలను ఒకచోట ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ దర్గాకు పరిసర గ్రామాల నుండి కుల మతాలకతీతంగా భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతిఏటా ఆనవాయితీగా జాన పహాడ్ దర్గా ఉరుసు ఉత్సవాలు జరిపిన మరుసటి శుక్రవారం ఇక్కడ ఉర్సు నిర్వహించటం జరుగుతుంది. భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని కాంగ్రెస్ నాయకుడు ధనావత్ కిషన్ నాయక్ తదితరులు కోరుతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా పరీక్ష కిట్ లు పంపిణీ



**దామరచర్ల, జనవరి 28,( ప్రజా జ్యోతి ):** మండలంలోని కొండ్రపోలు హైస్కూల్లో మంగళవారం ముదుంబై రామాంజనచార్యులు జ్ఞాపకార్థం వారి సతీమణి మంగతాయారు దాతృత్వం తో లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ , లైన్స్ క్లబ్ భాస్కర ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ లు, పండ్ల పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏచూరి మురహరి భాగ్యలక్ష్మి దంపతులు, కర్రారెడ్డి , బి ఆనంద్ కుమార్, లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ప్రతినిధులు ఎలగండ్ల లింగయ్య,బి ఎమ్ నాయుడు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. బాలునాయక్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు కార్యాలయం పై రైతుల దాడి అమానుషం

**– మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ శెట్టి మధు బాబు**

**మిర్యాలగూడ,జనవరి 28, ( ప్రజాజ్యోతి ):** అచ్చంపేట మార్కెట్ యార్డు కార్యాలయం పై రైతులు విధ్వంసకర దాడి చేసిన సంఘటన అమానుషమని టీఎన్జీవో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షుడు బాల్ శెట్టి మధు బాబు అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయంలో మధ్యాహ్నం భోజన సమయంలో అచ్చంపేట మార్కెట్ దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూమార్కెట్లో ధరల విషయం, హెచ్చు తగ్గులకు కార్యదర్శి కి, సిబ్బందికి గాని ఎటువంటి సంబంధం ఉండదన్నారు. పరిస్థితులను బట్టి హెచ్చు తగ్గులను సమీక్షించి సమన్వయం చేస్తారన్నారు. అసహనానికి గురై అనాలోచితంగా కార్యాలయం, చైర్పర్సన్, కార్యదర్శి, పై భౌతిక దాడులు చేయడం తగదన్నారు. చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలు సిబ్బంది పాల్గొన్నారు.



## దైద రవీందర్ పరామర్శ



*రామన్నపేట,జనవరి 28 ( ప్రజా జ్యోతి)*

మండలంలోని తుర్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూలకంటి వెంకటేశ్వర రెడ్డి మాతృమూర్తి జూలకంటి లక్ష్మమ్మ మరణించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాల లేచి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, బి తుర్కపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పెసర జాన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చల్ల వెంకటరెడ్డి, చల్ల పిచ్చిరెడ్డి, చిట్టి మాల యాదయ్య, కొంపెల్లి సైదులు, సంక బుడ్డి సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు దోమల గంగరాజు, సంక బుడ్డి మల్లేష్, బెంకట్టి లింగస్వామి, శ్రీనివాస్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆహ్వాన పత్రిక అందజేత



*నార్కట్ పల్లి జనవరి 28 ( ప్రజా జ్యోతి )*

నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు జరగబోవు ఆహ్వాన పత్రికను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మందుల సామిల్, నార్కట్పల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పోతులపాటి రామలింగేశ్వర శర్మ,జేరిపోతుల భరత్ గౌడ్, శశిధర్ రెడ్డి, ఎల్లారెడ్డిగూడెం ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, నేతగాని కృష్ణయ్య, రాజశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకో



**మునగాల జనవరి 28 (ప్రజాజ్యోతి ):–** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ఇందిరా గాంధీ గద్దర్ పట్ల కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన మునగాల మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తక్కెలపాటి సాయి. బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే ఖబడ్దార్ అని ఆయన హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామని నోటికి ఏది వస్తే అది మాట్లాడితే సహించేది లేదని ఆయన అన్నారు.

## బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి:గణేష్



*ఆలేరు, జనవరి28(ప్రజా జ్యోతి ):*

మాజీ ప్రధాని ఇందిరాగాంధీపై, తెలంగాణ పాటల గొంతుక ప్రజా నౌక గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ ఆలేరు అసెంబ్లీ కార్యదర్శి ఎరుకల గణేష్ హెచ్చరించాడు.ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బేషరతుగా యావత్ తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో బండి సంజయ్ ని తెలంగాణ ప్రజానీకం క్షమించదని, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బాధ్యత తో మాట్లాడాలని హితవు పలికారు ఇప్పటికైనా బండి సంజయ్ తన తప్పును తెలుసుకొని క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో బండి సంజయ్ ను తెలంగాణలో తిరగకుండా యువజన కాంగ్రెస్ నాయకులు ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.

# యువసేన ఆధ్వర్యంలో స్త్రీ శక్తి స్వయం ఉపాధి సదస్సు కార్యక్రమం

### కార్యక్రమంలో మహిళలతో యువసేన వ్యవస్థాపకుడు సంతోష్





*ఆలేరు, జనవరి28 (ప్రజా జ్యోతి ):*

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మంగళవారం రోజు యువసేన ఆధ్వర్యంలో సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో స్త్రీ శక్తి స్వయం ఉపాధి సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు ట్రైనింగ్ ఎస్ఐ విజయ , యువసేన వ్యవస్థాపకుడు సంతోష్‌గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ స్త్రీ శక్తి ఉపాధి సంస్థ ద్వారా ప్రతి మహిళకు ఇబ్బంది కలగకుండా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడం కోసం, కుట్టు మిషన్ , ఇస్తారాకుల ప్లేట్ల మిషన్, ఎంబ్రాయిడింగ్ ద్వారా ఉపాధి కల్పన కోసం తన సొంత డబ్బులతో అందిస్తానని తెలిపారు.మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ సదస్సు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి మహిళ ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మల గీత, గడ్డం వనిత, నీల కవిత, పంజాల సుహాసిని, మోత్కూరి భాగ్య లక్ష్మి, పావని, షేక్ సమ్రిన్, గంగరబోయిన భార్గవి, భారీ ఎత్తున కుట్టు మిషన్ ట్రైనింగ్ మహిళలు, వివిధ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్



*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాజ్యోతి ):*

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఇందిరా గాంధీ,ప్రజా గాయకుడు గద్దర్ పట్ల అనుచిత వాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ ను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ ఆద్వర్యంలో మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నామనే అహంకారంతో నోటికి ఎదివస్తే అది మాట్లాడితే సహించేది లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరు,ఫోటోతో సంక్షే పథకాలను పేద ప్రజలకు అందిస్తుంటే బిజెపి నాయకులు ఓర్వలేకపోతున్నారని చెప్పారు.మాజీ ప్రధాని ఇందిరా గాంధీ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రజా యుద్ద నౌక గద్దర్ పట్ల ఆయన మాట్లాడిన తీరు సరైంది కాదని ఇలాంటి వాఖ్యలు పునరావృతమైతే బయట తిరగనివ్వమని అని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో సంక్షేమ పథకాలు పెడితే తప్పేమిటి అని ప్రశ్నించారు.మావోయిస్టులకు ఎంపి, ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే తప్పు లేదు కానీ రాష్ట్ర ప్రభుత్వం పద్మ అవార్డులకు గద్దర్ పేరును ప్రతి పాదిస్తే తప్పు వచ్చిందా అని అన్నారు.పద్మ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందా లేదా బిజెపి పార్టీ ఇస్తుందో బండి సంజయ్ సమాదానం చెప్పాలన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కు తెలంగాణ చరిత్రపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.బండి సంజయ్ చేసిన వాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ ను బయట తిరగనివ్వరన్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్,నియోజకవర్గ అధ్యక్షులు జావిద్ బేగ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బొడ్డు సాయి,నాయకులు నాగుల వాసు,రుద్రంగి రవి,శబరి,పందిరి మల్లేష్, సాజిద్, శివ,నాని,సమీర్,నరేష్,అనిల్,సుదీర్,నాగారాజు,మణికంత,రాపర్తి శ్రీని వాస్, సమీర్,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ మహాసభలు జయప్రదం చేయాలి

### – ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు



*భూదాన్ పోచంపల్లి, జనవరి 28 (ప్రజాజ్యోతి )*

పోచంపల్లిలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) యాదాద్రి భువనగిరి జిల్లా ఐదవ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు కోరారు. మంగళవారం రోజున పోచంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఐదవ జిల్లా మహాసభ కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాయనం_ పోరాటం అనే ఆచరణాత్మక నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో 1970 ఏర్పడి నాటినుండి నేటి వరకు విద్యారంగా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తూ దేశంలోని అగ్రగామి విద్యార్థి సంఘంగా ఉంది, దేశంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగంలో మతోన్మాద భావాలు చూపిస్తూ దేశ విశ్వవిద్యాలయంలో అభ్యుదయ బావాజలంపై దాడులు పెంచుతుంది, శాస్త్రీయ విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పూకటి పురాణాలు వల్లించి వారి మెదడులను ముద్దుపరిచే విధానాలను అవలంబిస్తుందని అదేవిధంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా ప్రవేటికను ప్రోత్సహిస్తూ బడుగు బలహీన వర్గాలకు విద్యను అందని ద్రాక్షర చేస్తుందని, విద్యా రంగంలో మతోన్మాద బావాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ విద్యా విధానం కొరకు నిరంతరం పరితపిస్తూ ...విద్యార్థులను సమీకరిస్తుంది అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లాలో ప్రభుత్వ విద్య పరిరక్షణకై సంక్షేమ హాస్టల్ సంరక్షణపై జిల్లా వ్యాప్తంగా 6 రోజులపాటు 600 కిలోమీటర్లు సమరభేరి సైకిల్ యాత్ర నిర్వహించడం జరిగింది. పెండ్లిలో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు విద్యార్థుల తోటి కార్యాలయం ముట్టడి చేయడం జరిగింది. ఈ తరుణంలోనే ఎస్ఎఫ్ఐ ఐదవ మహాసభలు పోచంపల్లి వేదికగా 31, 1 ఫిబ్రవరిలో నిర్వహించడం జరుగుతుందాని మహాసభలకు విద్యావేత్తలు ఉపాధ్యాయులు సహకరించలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు మధు, దుబ్బాక జగన్ దుబ్బాక జగన్, జిల్లా కమిటీ సభ్యులు తీగుల శ్రీనివాస్,శివాని,శుభ,పావని, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తుకు అంతరాయం

*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాజ్యోతి ):*

సూర్యాపేట 1వ పట్టణంలో 33/11 కే.వి జమ్మిగడ్డ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 8.30 గంటలనుండి ఉదయం 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్ సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీరామ్ నగర్,బాలాజీ నగర్,ఖమ్మం ఎక్స్ రోడ్,జాకీర్ హుస్సేన్ నగర్,మనీ అయ్యగారి ఇంటి వద్ద,గిరి నగర్ ఈనాడు ఆఫీస్ దగ్గర,హనుమాన్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలుగునని ఆ ప్రాంత ప్రజలు సహకరించాలన్నారు.

# ప్రభుత్వ భూముల పరిరక్షణ ధ్యేయంగా .. ఒక్కొక్కటీ వెలికితీస్తున్నాం..!

### పలు గ్రామాలలో 34.22 ఎకరాల ప్రభుత్వ భూముల స్వాధీనం, హద్దుల ఏర్పాటు

**– తహసీల్దార్ హరిబాబు**





**మిర్యాలగూడ, జనవరి 28, ( ప్రజా జ్యోతి ):**

ప్రభుత్వ భూముల పరిరక్షణ ధ్యేయంగా ముందుకు పోతున్నామని మండలంలోని అన్ని గ్రామాలలో ప్రక్షాళన జరుగుతుందని మిర్యాలగూడ తహసిల్దార్ కె. హరిబాబు అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో 34.22 ఎకరాల ప్రభుత్వ భూములను గుర్తించి, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మండలంలోని రాయినిపాలెం గ్రామంలోని సర్వేనెంబర్ 71 లో 25 ఎకరాలు, సర్వేనెంబర్ 414లో 2.10 ఎకరాలు, ఆలగడప రెవిన్యూ పరిధిలోని సుబ్బారెడ్డి గూడెం లో సర్వేనెంబర్ 795 లో 7.12 ఎకరాలు సిబ్బందితో కలిసి పరిశీలించి సర్వే చేపట్టారు. భూములు అన్యాక్రాంతం కాకుండా హద్దులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఆయా గ్రామాలలో రెండు దశాబ్దాల క్రితం పేదలకు పంపిణీ చేసేందుకు అప్పటి ప్రభుత్వం పట్టాదారులకు పరిహారం చెల్లించి మరి భూములు సేకరించినట్లు తెలిపారు. కొంత ప్రభుత్వ భూములను కేటాయించారు. కానీ పంపిణీ జరగలేదని, కొన్నిచోట్ల పంపిణీ జరిగినప్పటికీ లబ్ధిదారులు భూముల పై లేనట్లుగా గుర్తించినట్లు తెలిపారు. గతంలో ఉన్న వాటిని రద్దుచేసి భూములను తిరిగి ప్రభుత్వ పరం చేసినట్లు తెలిపారు. ఈ భూములు కబ్జాల పాలు కాకుండా హద్దులు ఏర్పాటు చేసి బోర్డులు పాతినట్లు తెలిపారు. ఈ భూములను ఏదైనా ప్రభుత్వ కార్యాలయానికి కానీ, విద్యాలయాలకు గాని, ఇతర ప్రభుత్వ అవసరాలకు కానీ వినియోగించనున్నట్లు తెలిపారు. ఎవరైనా హద్దు మీరి అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ ఐ సత్యనారాయణ, సర్వేయర్ ఖదీర్ తదితరులు ఉన్నారు.

# గ్రామశాఖ అధ్యక్షుడిని పరామర్శించిన దైద రవీందర్



**నకిరేకల్, జనవరి 28 (ప్రజా జ్యోతి )**

మండలంలోనిచందుపట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షుడు మలిగిరెడ్డి రంగారెడ్డి, వారి సతీమణి ఇరువురులు ప్రమాదవశాత్తు గాయపడడంతో స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్.వారితో పాటు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి ,ఉపేందర్ రెడ్డి, మజీద్, వంటేపాక నక్షత్ , సతీష్ ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



**చిట్యాల జనవరి 28 ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు పథకాలను అమలు చేయడంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్రా మోహన్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో మంగళవా రం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు లబ్దిదారులు, రైతులు, పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. మాజీ ఉప సర్పంచ్ సాగర్ల నరేశ్, మేడి శ్రీను, మేడి వీరస్వామి, పిచ్చయ్య పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాట యోధుడు మందకృష్ణ

**– మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం**

**– మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు.. హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

**– యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి**




**చౌటుప్పల్ జనవరి 28 ( ప్రజా జ్యోతి )**

మాదిగల ఉనికిని చాటెందుకు మంద కృష్ణ మాదిగ ఎన్నో అలుపెరగని పోరాటాలు చేశారని యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ కు పద్మ శ్రీ అవార్డు ప్రకటించడం తో ఎంఆర్పిఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం చౌటుప్పల్ లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బోయ లింగ స్వామి మాట్లాడుతూ...కులం పేరు చెబితే సిగ్గుగా భావించే పరిస్థితి నుండి నేను మాదిగ అనే గర్వంగా చెప్పుకునేలా చేసిన ఘనత మంద కృష్ణ మాదిగదేనని ఆయన సేవలను కొనియాడారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసమే కాకుండా ఆరోగ్యశ్రీ, పెన్షన్లు, పథకాల అమలుకై పోరుబాట సాగించారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేయడమే ధ్యేయంగా ఫిబ్రవరి 7వ తేదీన నిర్వహించే వేయి గొంతులు, లక్ష డబ్బుల కార్యక్రమానికి మండలంలోని మాదిగ జాతి ప్రజానీకం తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామ చందర్,చింతల సాయిలు,కట్టెల లింగస్వామి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రవణ్ కుమార్,మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్ర శంకర్ పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిని బలహీన పరుస్తున్న పరువు హత్యలు

**ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి రాచకొండ సీత**



**ఆలేరు, జనవరి 28 (ప్రజాజ్యోతి ):**

సమాజాభివృద్ధిని పరువు హత్యలు బలహీన పరుస్తున్నాయని ప్రగతిశీల మ హిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి రాచకొండ సీత అన్నారు. సూర్యాపేట జిల్లా పిల్లలమర్రిలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువకుడిని పరువు హత్య పేరిట హత్య చేయడం దుర్మార్గమని జరిగిన సంఘటనను ఖండిస్తున్నట్లు తెలిపారు. మానవ సమాజ అభివృద్ధిలో, పురోగమనములో స్త్రీల పాత్ర చా లా కీలకమైందని, విలువైందని లాంటి ప్రధాన పాత్ర పోషిస్తున్న మహిళల పట్ల ప్రస్తుత పురుషాదిత్య సమాజం అమానుషంగా వ్యవహరించడం పరిపాటిగా మారిందని అన్నారు. ప్రజా సంస్కృతి స్థానంలో అసభ్యకరమైన, అశ్లీ లత, మనిషిని మనిషిగా ప్రేమించని, గౌరవించని విష సంస్కృతి రోజురోజు కు పెరిగిపోతుందని, మానవుల మధ్య ముఖ్యంగ మహిళల పట్ల ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు క్షీణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రధాన కారణమైన పాలకులు, చట్టాలు అమలు చేయవలసిన సంబంధిత పోలీస్ అధికారులు ఉదాసీనత ప్రదర్శించడం వల్లనే ఇలాంటి పరువు హత్యలు జరుగుతున్నాయని అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఇంతకు ముందు ప్రణయ్లాంటి ఘటనలు, రాష్ట్రంలో అనేకచట్ల జరుగుతున్న పాలకులు పట్టించుకోవడంలేదని, పరువచ్చలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం కొనసాగిస్తున్న నేరస్తుల పట్ల ఉదార స్వభావం, సమర్థించే ధోరణి బాహాటంగానే కనిపిస్తున్నాయని అన్నారు. చట్టాలు, న్యాయవ్యవస్థ, పాలకులు ఇలాంటి ఘటనల పట్ల కఠినంగా వ్యవహరించాలని, ఇలాంటి ఘటన పట్ల ప్రజలు, ప్రజాస్వాంకవాదులు, మేధావులు, ప్రగతిశీల శక్తులు, మహిళా సంఘాలు, అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఖండించాలని అన్నారు.

# గద్దర్ ఫ్యామిలీకి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

**గద్దర్ పై బండి సంజయ్ వ్యాఖ్యలు ఖండించిన చింతకుంట్ల వెంకన్న**



**తుంగతుర్తి, జనవరి 28, (ప్రజాజ్యోతి ):**

ప్రజా యుద్ధనౌక గద్దర్ పై కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని గద్దర్ కుటుంబ సభ్యులకు క్షమాపణ చెప్పాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గద్దర్ పదవుల కోసమో, డబ్బు కోసమో, అవార్డుల కోసమో తన జీవితాన్ని ఫణంగా పెట్టి పని చేయలేదని..తెలంగాణ కోసం, పీడిత, పేద ప్రజల కోసం, అణగారిన వర్గాలు, మహిళల కోసం గద్దర్ పోరాడారని గుర్తు చేశారు.శరీరంలో బుల్లెట్లు ఉంచుకొని కూడా ప్రజల కోసం కొట్లాడిన వ్యక్తి గద్దర్ అని వెన్నెల పేర్కొన్నారు. మీరు తక్కువ చేసి మాట్లాడినంత మాత్రాన గద్దర్ స్థాయి తగ్గదన్నారు. గద్దర్ పై విమర్శలు చేస్తే సూర్యుడి మీద ఉమ్మేయడం వంటిదేనన్నారు. గద్దర్ ఓ చారిత్రాత్మక వ్యక్తి..యుగ పురుషుడని కొనియాడారు. ప్రజల పాటగా ఆయన చిరస్మరణీయుడని..ఆయన స్థాయిని అవార్డులు నిర్ణయించలేవన్నారు. ఇప్పటికైనా గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునే ఆయన అభిమానులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# బైక్ రేసింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**– డి.ఎస్.పి.కె.రాజశేఖర్ రాజు**



**మిర్యాలగూడ, జనవరి 28,( ప్రజాజ్యోతి ):**

బైక్ రేసింగ్ లకు, రేష్ డ్రైవింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ డిఎస్పీ కే. రాజశేఖర్ రాజు హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లోని రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో కొందరు బెట్టింగులు పెట్టి మరీ ఈదులు కూడా చౌరస్తా నుండి ఫ్లైఓవర్ మీదుగా బైక్ రేసింగ్ లకు పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని వారిపై గట్టి నిఘా ఏర్పాటు చేసి అదుపులోకి తీసుకుంటామన్నారు. మరికొందరు బైకులకు సైలెన్సర్లు మార్చి విపరీతమైన శబ్ద కాలుష్యం సృష్టిస్తున్నారని, మితిమీరిన వేగంతో ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. వీధి వ్యాపారులు కొందరు బైకులకు, వాహనాలకు మైకులు ఏర్పాటుచేసి పెద్ద సౌండ్ తో ప్రచారం చేయడం వలన ఇబ్బంది పడుతున్నట్లుగా ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని అలాంటి వారి పైన చర్యలు తప్పవని అన్నారు. సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా అనుమానాస్పదంగా కనపడినా, అక్రమాలకు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన పోలీసులకు సమాచారం అందించి నేరాల కట్టడిలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కె. వీరబాబు, ఎస్సైలు పి. లోకేష్, వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



*మునగాల, జనవరి 28 (ప్రజాజ్యోతి )*

మునగాలమండల కేంద్రంలోని స్థానిక ప్రజ్ఞా పాఠశాల నందు విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు బస్సుల్లో, ఆటోల్లో ,ద్విచక్ర వాహనాల్లో ,సైకిళ్లపై పాఠశాలకు వచ్చేటప్పుడు మరియు తిరిగి వెళ్లేటప్పుడు రోడ్డుపై ప్రయాణించే సందర్భంలో రోడ్డు ట్రాఫిక్ నియమ నియమ నిబంధనలకు పాటిస్తూ ప్రయాణించాలని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని, రోడ్డుపై భద్రతతో కూడిన ప్రయాణం ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నింపుతుందని, రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పకుండా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో వెళ్లేవారు సీటు బెల్టు వేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాచాని కృష్ణమూర్తి ,ఎంవిఐ సిబ్బంది నాగేశ్వరరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అవగాహనా సదస్సు



*అడ్డగూడూర్ జనవరి28(ప్రజా జ్యోతి )*

అడ్డగూడూర్ మండలం మంగమ్మ గూడెం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో రోడ్డు సేఫ్టీ అవగాహన లో భాగంగా 10 th క్లాస్ అండ్ ఇంటర్మీడియట్ క్లాసు స్టూడెంట్స్ కు రోడ్డు కు సంభందించిన నియమాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ , విత్ ఔట్ హెల్మెట్, సిగ్నల్ రూల్స్ గురుంచి అవగాహన కల్పించడం జరిగింది ఇందులో సుమారు 100 మంది స్టూడెంట్స్, టీచర్లు, అడ్డ గూడూరుఎస్ ఐ నాగరాజు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడ వాసవి క్లబ్ 2025 సంవత్సర కార్యవర్గ నియామకం



*కోదాడ రూరల్ జనవరి 28 (ప్రజాజ్యోతి )*

కోదాడ వాసవి భవన్ లో మంగళవారం జరిగిన వాసవి క్లబ్ వార్షిక సమావేశం లో 2025 సం కు గాను అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారుల నియామకం జరిగింది. అధ్యక్షులుగా సేకు శ్రీనివాసరావు, కార్యదర్శి గా పత్తి నరేందర్, కోశాధికారిగా వెంపటి ప్రసాద్ లను నియమిస్తూ రీజియన్ చైర్మన్ బెలిదే భరత్, జోన్ చైర్మన్ వంగవేటి నాగరాజులు నియామక పత్రం అందచేసారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవేటి రామారావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పబ్బా గీత, చల్లా విజయశేఖర్, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ చల్లా లక్ష్మీనరసయ్య, ఇమ్మడి సతీష్ బాబు, బండారు శ్రీనివాసరావు, దేవరశెట్టి శంకర్, చుండూరు నాగమల్లేశ్వర్రావు, గుడుగుంట్ల సాయి, పైడిమర్రి సతీష్, పైడిమర్రి రామారావు, యాద కిరణ్, అఖిల్ సాయి, పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణ, చల్లా ప్రకాష్ రావు, యాదా సుధాకర్, సేకు రమేష్, ఇమ్మడి రమేష్, మాధవి, మహంకాళి హుస్సేన్ రావు, శ్రీరంగం లక్ష్మణ్, ఉప్పలవంచు శ్రీనివాసరావు, కోటి, వంగవేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు యువత నడవడికపై ఆధారపడి ఉంది.






**కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి**

**రోడ్డు భద్రత, సైబర్ నేరాలు మరియు డ్రగ్స్ గంజాయి లపై అవగాహన**

**నేటి యువత సామాజిక భద్రతపై అవగాహన కలిగి ఉండాలి.**

**ప్రమాదాలు, చెడు అలవాట్లు, గుర్తించాలి.**

*అనంతగిరి జనవరి 28 (ప్రజాజ్యోతి )*

దేశ భవిష్యత్తు యువత నడవడికపై ఆధారపడి ఉందని కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు.సామాజిక అంశాలు, రోడ్డు భద్రత మాదకద్రవ్యాల నిర్మూలన పై మండలం లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. యువత చెడు వ్యసనాలు చెడు అలవాట్లకు లోనై వారి బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని తద్వారా దేశం యువశక్తిని కోల్పోతుందని అన్నారు. ఇలాంటి పరిణామాలు అభివృద్ధిని సామాజిక భద్రతను దెబ్బతీస్తాయన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి యువత సామాజిక భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సమాజంలో మంచి చెడుల పట్ల స్పృహ ఉండాలని ప్రమాదాలను గుర్తించాలని కోరారు. ఒక వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం వల్ల వారి కుటుంబం వీధిపాలవుతుందని రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని మరీ ముఖ్యంగా యువత అజాగ్రత్తగా వాహనాలు నడపొద్దని కోరారు. మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో యువత ప్రాథమిక భూమిక పోషించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల కష్టాలను తెలుసుకోవాలని, విద్యార్థిని విద్యార్థులు అందరూ నైతిక విలువలను పెంపొందించుకోవాలని తెలిపారు.పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక అంశాలు రోడ్డు ప్రమాదాలు మాదకద్రవ్యాల నిర్మూలన యువత ఆదర్శాలు యువత లక్ష్యాలు పలు అంశాలపై ఆటపాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ జయపాల్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, స్థానిక ఎస్సై నవీన్ కుమార్, ఎంవీఐ ఎండి జిలానీ,పోలీస్ అధికారులు కళాశాల యాజమాన్యం జాతీయ సేవా సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మఠంపల్లి మండల ఎంజెఎఫ్ నూతన అధ్యక్షుడిగా పల్లె సుధాకర్



*మఠంపల్లి జనవరి 28 ప్రజాజ్యోతి*

మఠంపల్లి మండల మాదిగ జర్నలిస్ట్ ఫోరం నూతన కమిటీ ఎన్నిక మంగళవారం నియోజకవర్గం ఎంజెఎఫ్ అధ్యక్షులు బయ్యారపు రవీందర్ అధ్యక్షతన జరిగింది.మండల అధ్యక్షులు పల్లె సుధాకర్,ఉపాధ్యక్షులు చిలక సైదయ్య,కార్యదర్శిగా దేవపంగు మంగయ్య,కోశాధికారిగా కొత్తపల్లి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణలో ఎంజెఎఫ్ పాత్ర కీలకంగా ఉందని,ఫిబ్రవరి 7న జరిగే లక్ష డబ్బులు – వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు,ఎంజెఎఫ్ జిల్లా నాయకులు కాంపాటి సందీప్,జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మా దాసు గోపి,ఎంజెఎఫ్ నియోజకవర్గ కోశాధికారి రుద్ర పంగు శ్యామ్,మండల ఎంఈఎఫ్ అధ్యక్షులు చిన్నపంగు విజయ్,మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇరుగు ప్రభు,ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కూరాకుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై పి.బాబును సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



*మఠంపల్లి జనవరి 28 ప్రజా జ్యోతి*

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు ఆధ్వర్యంలో మంగళవారం మఠంపల్లి గ్రామ అద్యక్షుడు కురాకుల సైదులు,ఉపాధ్యక్షుడు ఆరాల అంజి,ప్రధాన కార్యదర్శి పల్లేపంగు రాధాకృష్ణ,గౌరవ సలహాదారులు దైదా రాయేలు,ఆరాల సైదులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కూరాకుల నరసయ్య,దళిత నాయకులు కొత్తపల్లి కృపానందం,దేవపంగు ప్రసాద్,కాస్తాల వెంకటేశ్వర్లు,గుండె పంగు కృష్ణయ్య,చిన్నాపంగు ఆదినారాయణ ఎస్ఐ.పి బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.

## గాయపడిన వానరాన్ని రక్షించిన కోదాడ వాసి భాస్కర్



*కోదాడ రూరల్ జనవరి 28 (ప్రజాజ్యోతి )*

కోదాడ పట్టణం శ్రీ విద్యా కాలేజ్ వీది లోని భాస్కర్ ఇంటి ఆవరణలోకి భుజానికి దవడకి గాయాలతో ఒక కోతి వచ్చి నడవడానికి ఇబ్బంది పడుతూ మనుష్యులని దగ్గరకు రానివ్వకుండా భయపెడుతూ మెడ పట్టేసి కదలకుండా నొప్పులతో బాధ పడుతుంటే ప్రాంతీయ పశువైద్యశాలకి ఇంటి యజమాని వెళ్లగా సహాయ సంచాలకులు డా పి పెంటయ్య అనంతగిరిలో పశు గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరానికి వెళ్లారని సిబ్బంది వెప్పగా చరవాణి ద్వారా అసిస్టెంట్ డైరెక్టర్ ని సంప్రదించగా అసిస్టెంట్ డైరెక్టర్ తక్షణ చికిత్సకు సిబ్బందిని పంపించారు . కానీ కోతిని పట్టుకోవడానికి ఎవరూ సహకరించకపోవడం తో వైద్యం అందించలేకఅదే విషయాన్ని డా పై పెంటయ్యకి తెలుపగా మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి వారి సిబ్బందిని పంపించగా వారు సైతం కోతిని పట్టుకోలేక పోయారు . తదుపరి ఫారెస్ట్ అధికారులను సంప్రదించి సహాయం కోరగా కోతులను పట్టుకునే నిపుణులు తమవద్ద అందుబాటులో లేరు అని చెప్పారు మధ్యాహ్నం క్యాంపు నుండి వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య కోతి ఉన్న ఇంటికి వెళ్లి దానిని మెల్లగా మచ్చిక చేసుకొని నొప్పి నివారణ మందు స్ప్రే చేసి చాకచక్యంగా గోనె బస్తాతో కోతి తలపైనుండి వేసి పట్టుకొని తన సిబ్బందితో ఇంజక్షన్లు వేశారు ఉదయ నుండి ఆపసోపాలు పడ్డ కోతికి ఎట్టకేలకు వైద్యం అందించి ఉపశమనం కలిగించారు ఈ కోతి కోసం ఉదయం నుండి తిండి తిప్పలు లేకుండా అనుక్షణం తపించి కలెక్టర్ గారికి సైతం సమాచారం అందించి దానిని రక్షించడానికి చొరవ చూపిన భాస్కర్ మానవత్వం అభినందనీయమని, డా పి పెంటయ్య అన్నారు. చికిత్సా కార్యక్రమములో కోదాడ మండల పశువైద్యాధికారి డా మధు, కాపుగల్లు పశువైద్యాధికారి డా సురేందర్ ప్రాంతీయ పశువైద్యశాల సిబ్బంది రాజు సాగర్ రిక్షిత్ తదితరులు పాల్గొన్నారు



# బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

### పేదల ఇండ్లకు ఇందిరమ్మ పేరు పెడితే తప్పేంటి..?

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

### గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు.. కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం



తుంగతుర్తి, జనవరి 28, (ప్రజాజ్యోతి );


ఉక్కు మహిళగా పేరొంది న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తో పాటు ప్రజా గాయకుడు గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగజారుడు వ్యాఖ్యలు సరి కావని యావత్ తెలంగాణ సమాజానికి వెంటనే ఆయన క్షమాపణ చెప్పాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ పిలుపుమేరకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం నూతనకల్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ మాట్లాడుతూ... దేశ ప్రధానిగా విశిష్ట సేవలు అందించి గరీబ్ హఠావో నినాదంతో పేద ప్రజలకు సేవలు చేసిన ఇందిరాగాంధీ తో పాటు తన ఆట, పాటలతో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన గద్దర్ పై సంజయ్ నోరు పారేసుకోవడం సరైంది కాదన్నారు. బండి సంజయ్ కి తెలంగాణ చరిత్రపై అవగాహన లేదని మండిపడ్డారు. బండి సంజయ్ వెంటనే గద్దర్ అభిమానులకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చురకంటి చంద్రారెడ్డి,మాజీ ఎంపీటీసీ బండపల్లి సాగర్,మాజీ సర్పంచ్ గాజుల వెంకటయ్య,మండల కాంగ్రెస్ నాయకులు బాణాల మల్లారెడ్డి, బద్దం వెంకట రెడ్డి,వెంపల్లి కోటిరెడ్డి, లావుడ్యా శ్రీధర్ నాయక్, మిర్యాల యువజన కాంగ్రెస్ అద్యక్షులు కాస శంకర్, సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్,యువజన కాంగ్రెస్ నాయకులు ముడ్ మోహన్ నాయక్, సానబోయిన శంకర్, బండపల్లి మహేష్, బుల్లేష్,బండపల్లి సంపత్, సమ్మెటి వెంకట్, సతీష్,కలిమ్,మస్కాపురం ప్రవీణ్ ఎన్ ఎస్ యు ఐ మండల కోఆర్డీనేటర్ మరికంటి అశోక్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలతో పాటు పాలకులు కూడా కెసిఆర్ ను తలచుకుంటున్నారు

– కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తుంది

– తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారు

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి





చౌటుప్పల్, జనవరి 28 (ప్రజా జ్యోతి ):

తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు పాలకులు కూడా కేసీఆర్ ను ప్రతిరోజు తలుచుకుంటున్నారని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో నల్లగొండలో మంగళవారం నిర్వహించిన రైతు మహాధర్నా లో మునుగోడు నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ధర్నాలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గత సం 10 సంవత్సరాల పాలనలో ప్రజల సంక్షేమం గ్రామాల అభివృద్ధి కోసం అమలు చేసిన అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ ను ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారన్నారు. అనేక పథకాలను అమలు చేసిన కెసిఆర్ యే మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఏ పథకంలో చూసిన కెసిఆర్ యే కనిపిస్తాడని, ఎవరు కూడా కేసీఆర్ పేరును చెరపలేరన్నారు. ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి, ప్రజలకు ఇచ్చిన అహమీలను అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ నమ్మిన ప్రజలను మోసం చేస్తున్నారని ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ మాటలను నమ్మి తాము మోసపోయామని ప్రజలు గుర్తించారని, మళ్లీ ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులకు, మంత్రులకు మధ్యనే పొసగదని, ఒకరి కాళ్లు ఒకరు పట్టి లాగడానికి ప్రయత్నిస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆ పార్టీ ఎమ్మెల్యేలకు, నాయకులకు నమ్మకం లేదన్నారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ కు ప్రజల ఆదరణ పెరిగి మళ్లీ మంచి రోజులు వస్తాయని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన పలువులు ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, వివిధ మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయం....



అనంతగిరి జనవరి 28( ప్రజా జ్యోతి )

కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మండల వాసి సీనియర్ జర్నలిస్ట్ కొలిచలం నరేష్ ఎన్నిక కావడం అభినందనీయమని వసంతాపురం ఆవాస గ్రామమైన తెల్ల బండ గ్రామానికి చెందిన మాజీ 5వ వార్డ్ మెంబర్ జ్యోతి రామ్మూర్తి అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం కొలిచలం నరేష్ ను ఘనంగా సన్మానించారు. ప్రజా సమస్యలపై అక్షర పోరాటం చేస్తున్న నరేష్ భవిష్యత్తులో మరిన్ని పదవులను ఆకాంక్షించాలని కోరారు. ఈ సందర్భంగా మండల విలేకరులు వసంతపురం గ్రామ యువకులు సైదా,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్ మహేశ్వరికి గ్రామస్తుల సన్మానం



నాగారం జనవరి 27 ప్రజాజ్యోతి

నాగారం మండల తాసిల్దార్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ భాధ్యతలు నిర్వహిస్తు వీధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను సూర్యాపేట జిల్లా కలెక్టర్ గారి చే ప్రశాంస పత్రము అందుకున్నా గానూ మంగళవారం నాగారం మండల తాసిల్దార్ కార్యాలయంలో నాగారం గ్రామ ఆడబిడ్డ జూనియర్ అసిస్టెంట్ శ్రీమతి అనంతుల మహేశ్వరి నీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్పలపల్లి మల్సూర్ ఆధ్వర్యంలో శాలువా తో సన్మానించిడం జరిగింది. ఉద్యోగ బాధ్యత లో మునుముందు ప్రజలకు మెరుగైన సేవలు చేస్తూ చిరకాలం లో ఉత్తమమైన ఉద్యోగిగా మంచి పేరు ప్రతిష్టలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమం తాసిల్దార్ బ్రహ్మయ్య, మండల ప్రణాళిక అధికారి చింతమల్ల రమేష్ కడారి సోమయ్య కన్నెబోయిన అంజయ్య చిప్పలపల్లి ఉపేందర్ సల్మాన్ చంద్రశేఖర్ గిరి కన్నెబోయిన రాజు చిప్పలపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

మిర్యాలగూడ, జనవరి 28, ( ప్రజా జ్యోతి ):

మిర్యాలగూడ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా ఈ నెల 27న బాధ్యతలు చేపట్టిన నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల, రెవిన్యూ) జె.శ్రీనివాస్ ను మంగళవారం మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ నల్లగొండ తదితర మున్సిపల్ కమిషనర్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు . ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని పని చేయాలని కోరారు . విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం ప్రదర్శించ రాదన్నారు.



## గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే పద్మావతి కృషి...

అనంతగిరి జనవరి 28( ప్రజా జ్యోతి )



గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృషి చేస్తున్నారని మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శాసన సభ్యులు పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు గొండ్రియల గ్రామంలో ఎన్ ఆర్ జిఎస్ నిధుల నుండి ఐదు లక్షలతో సీసీ రహదారులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందినప్పుడే ప్రజల జీవనశైలి మారుతుందన్నారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలని నాయకులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ చుందూరు వెంకటేశ్వరరావు, సహకార సంఘం మాజీ చైర్మన్ బుర్ర నర్సిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొట్టే ముక్కుల బాబురావు, దేవాలయం చైర్మన్ ఏటుకూరి రమేష్, మండల యూత్ అధ్యక్షులు మాగి నరేష్ గ్రామ సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత దేవాలయంలో సామూహిక కుంకుమార్చన



*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాజ్యోతి ):*

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాలను పురస్కరించుకొని 2వరోజు మంగళవారం సామూహికంగా మహిళలతో కుంకుమార్చన కార్యక్రమం ఘుఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు120 మంది మహిళలు ఈ కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, వాసవి మాలాధారణ నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్, కల కోట లక్ష్మయ్య మాట్లాడుతూ ఈనెల 31న వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని ఐదు రోజులపాటు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా 2వ రోజు కుంకుమార్చనలు, వాసవి మాత పారాయణం, లలితా పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించినట్లు తెలిపారు.నేడు బుధవారం 102 కలశములతో మాలధారణ స్వాములతో శోభాయాత్ర నిర్వహించి శ్రీ వాసవి మాతకు మహా అభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 30న పెద్ద ఎత్తున సాయంత్రం శోభ యాత్ర నిర్వహిస్తున్నట్లు. భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకుని తరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, తోట శ్యాంప్రసాద్, పోలా రాధాకృష్ణ, వెంపటి శబరి నాథ్,ఈగ దయాకర్, బిక్కుమల్ల కృష్ణ, నూక రవిశంకర్, మంచాల శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, గుండా శ్రీధర్, రాచర్ల కమలాకర్, తోట రమేష్, మీలా వంశీ, బజ్జూర్ శ్రీనివాస్, దోగుపర్తి ప్రవీణ్, గుమ్మడవెల్లి శ్యామ్, యామ సంతోష్, వంగవీటి రమేష్, సింగరకొండ ప్రదీప్ కుమార్ ,చిలుకల స్వాతి శ్రీనివాస్, సింగిరికొండ కరుణశ్రీ, దేవరశెట్టి ఉమారాణి, తెడ్లపల్లవి, లకుమారపు పద్మ, తెడ్ల రాధిక, పోలా సుధామని, కలకోట అనిత,తేడ్ల పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ఆత్మస్థైర్యం కోల్పోతున్న రైతులు

### రైతు మహా ధర్నాకు తరలి వెళ్లిన తుంగతుర్తి బీఆర్ఎస్ శ్రేణులు



*తుంగతుర్తి, జనవరి 28, (ప్రజాజ్యోతి );*

కాంగ్రెస్ పాలనలో రైతులు ఆత్మ స్థైర్యం కోల్పోతున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ మంగళవారం నల్లగొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మహాధర్నా కు తుంగతుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పిన సమయానికి రైతు భరోసా ఇవ్వడంలో ఆ పార్టీ విఫ్లమైందని విమర్శించారు. నాడు తెలంగాణ రాష్ట్రం వరి సాగులో నెంబర్ వన్ సాయికి చేరుకున్నదంటే అది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమైంది అన్నారు. ఈ మహా ధర్నాకు జిల్లా గుండగానీ రాములు గౌడ్, మాజీ ఎంపీపీ కేతిరెడ్డి గోపాల్ రెడ్డి,తునికి సాయిలు, బీఆర్ఎస్ మహిళా కమిటీ మండల అధ్యక్షురాలు తునికి లక్ష్మి,దొంగరి శ్రీను గాజుల యాదగిరి,బర్ల సోమన్న , గోపగాని శ్రీను,మల్లెపాక రాములు,మల్యాలా రాములు,యాదగిరి,కలకొట్ల ఎలేజర్ , ఆంగోతు నరేష్,తడకమళ్ల రవి ,మట్టిపెల్లి వెంకట్ , జటంగి రవి,తదితరులు తరలి వెళ్లారు.

# రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన పార్టీ బిఆర్ఎస్ ..

**నీ హయాంలో చేసిన అవినీతి నియోజకవర్గ ప్రజలు మరిచిపోలేదు**

**ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతిపై ఆరోపణలు చేస్తే సహించం...**

**ఇకనైనా బుద్ధి మార్చుకోండి లేకపోతే తగిన బుద్ధి చెప్తాం...**

**మాజీ ఎమ్మెల్యే పై నిప్పుల వర్షం కురిపించిన అనంతగిరి మండల అధ్యక్షుడు ముస్క్ శ్రీనివాస్ రెడ్డి**



*అనంతగిరి జనవరి 28( ప్రజా జ్యోతి )*

తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందే కాక మండల స్థాయి నాయకులను విమర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మీ బుద్ధి ఇకనైనా మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ తరపున తగిన గుణపాఠం చెబుతామని మండల అధ్యక్షుడు ముస్క్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం గొండ్రియల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కష్టపడి కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి ని గెలిపించుకుంటే అధికారం అడ్డుపెట్టుకొని తప్పుదారిలో జడ్పిటిసి ఇబ్బందుల గురిచేసిన ఘనత నీది అని అన్నారు. నీలాంటి స్వార్ధ రాజకీయాలు చేసే నాయకులు కాంగ్రెస్ పార్టీలో లేరన్నారు. జడ్పిటిసి గెలుపు వ్యవహారాల్లో ఓటింగ్‌లో తప్పుడు లెక్కలతో గెలుచుకున్న బుద్ధి మీదని ఎద్దేవ చేశారు. నియోజకవర్గానికి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి ఎవరిని అడిగిన నీకు చెప్తారని గుర్తు చేశారు.మండలాన్ని మీ హయాంలో చేసింది శూన్యమేనని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నియోజవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేక లేని పోనీ పంచాయతీలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ హయాంలో ప్రజాధనాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పనిచేసిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని,నేతలను ప్రశ్నించే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, సహకార సంఘం మాజీ చైర్మన్ బుర్ర నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టేముక్కల బాబురావు, దేవాలయం చైర్మన్ ఏటుకూరి రమేష్, మాగి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



*పెద్దవూర జనవరి 28 (ప్రజా జ్యోతి )*

పెద్దవూర మండల కేంద్రంలోని,రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు తుంగతుర్తి వాస్తవ్యులు అయినటువంటి నడ్డి నరేష్ యాదవ్ –కవిత వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై వారి పుత్రుడు నడ్డి ఈశ్వర్ యాదవ్ ని ఆశీర్వదించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి,వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,ఉడతా మహేష్ యాదవ్,జానపాటి సత్యనారాయణ, జానపాటి కోటేష్, మేకల శివ,రామకృష్ణారెడ్డి,వెంకటయ్య,గజ్జల శివానంద రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,అనుముల కోటేష్,ఇస్రం లింగస్వామి,నితిన్,అనిల్ మరియు తుంగతుర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి మాతకు వెండి ప్లేటు బహుకరణ



*సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాజ్యోతి ):*

వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం సూర్యాపేటకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు బుర్లె మధుసూదన్ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి నైవేద్యం సమర్పించుటకు 30వేల రూపాయల విలువగల వెండి ప్లేటు ను వాసవి మాలదారణ నిర్వాహకులు పబ్బతి వేణుమాధవ్ స్వామి,వంగవేటి రమేష్ స్వామి లకు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అమ్మవారికి నైవేద్యం సమర్పించుటకు వెండి ప్లేటు అవసరం ఉండగా బుర్లే మధుసూదన్ ను సంప్రదించగా అమ్మవారిపై భక్తితో బహుకరించడం జరిగింది అని తెలిపారు.శ్రీ వాసవి మాత అమ్మవారి ఆశీస్సులు వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

## బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలి

### తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



*తుంగతుర్తి, జనవరి 28,(ప్రజా జ్యోతి );*

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ఇందిరా గాంధీ, గద్దర్ పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వాఖ్యలకు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామనే అహంకారంతో నోటికి ఎది వస్తే అది మాట్లాడితే సహించేది లేదన్నారు. బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటి పిలుపుతో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరు, పోటోతో ఇందిరమ్మ సంక్షే పథకాలను పేద ప్రజలకు అందిస్తుంటే బిజెపి నాయకులు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ పట్ల ఆయన మాట్లాడిన తీరు సరైంది కాదని ఇలాంటి వాఖ్యలు పునరావృతమైతే బయట తిరగనివ్వమని అని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో సంక్షేమ పథకాలు పెడితే తప్పేము వందని ప్రశ్నించారు. బండి సంజయ్ చేసిన వాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ ను బయట తిరగనివ్వరన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోరుకొప్పుల నరేష్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కొండరాజు, టిపిసిసి సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు రామడుగు నవీన్ చారి, భువనగిరి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, గుండగాని మహేందర్, మాచర్ల అనిల్, ఎస్కే వలి, కొండగడుపుల నవీన్,ఎస్.కె అక్బర్ బాషా, దుశెట్టి శ్రీకాంత్, ఎస్కే పాషా, వేణు వర్మ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట మార్కెట్ కార్యదర్శి & చైర్మన్ భర్త లపై దాడికి నిరసన

*నిడమనూరు, జనవరి 28(ప్రజాజ్యోతి )*

మహబూబ్ నగర్ జిల్లాలోని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ,చైర్మన్ భర్త లపై సోమవారం పలువురు దాడి చేశారు.ఈసంఘటన పై దాడిని ఖండిస్తూ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహారెడ్డి ,కార్యదర్శి ముఖురం ల ఆదేశాల మేరకు మంగళవారం నిడమనూరు వ్యవసాయ మార్కెట్ సిబ్బంది కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘాల భవనాలను ఉపయోగంలోకి తీసుకురావాలి

– సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ, జనవరి 28, ( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో నిర్మించిన కుల సంఘాల భవనాలు, కళాభారతి మినీ ఆడిటోరియంలో కనీస సౌకర్యాలు, మిగిలిన పనులు 20 రోజుల్లో పూర్తి చేసి ప్రజోపయోగానికి తీసుకు రావాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్ , సంత్ సేవాలాల్, డి రాగ్యానాయక్ భవన్, మినీ ఆడిటోరియం కళాభారతిని ఆయన పరిశీలించారు. ఆయా భవనాల్లో విద్యుత్ నీటి సరఫరా, మరుగు దొడ్లు, ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 20 రోజుల్లో పూర్తయెలా చర్యలు తీసుకోవాలని, ఆయా కులసంఘాలు, సాంస్కృతిక సంస్థలు కార్యక్రమాలు చేసుకునేలా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, టిపిఎస్ అంజయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలున్నారు.

# ట్రాక్టర్ ,ట్రాలీ చోరి

**నిడమానూరు ,జనవరి 28(ప్రజాజ్యోతి ):**

గుర్తు తెలియని దుండుగులు ట్రాక్టర్ ట్రాలీని చోరి చేసిన సంఘటన నిడమనూరు మండలం సీత్లాతండాలో చోటుచేసుకుంది. మంగళవారం నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. నిడమనూరు మండలంలోని సీతల తండాకు చెందిన ఇస్లావత్ జూడకు ట్రాక్టర్, ట్రాక్టర్ ట్రాలీ ఉంది. ట్రాక్టర్ ట్రాలీ నిలపడానికి తన ఇంటి వద్ద ఖాళీ స్థలం లేకపోవడంతో దన్ సింగ్ తండా దారిలో కోళ్ల ఫారంకు సమీపంలో ఉన్న ఎయిర్టెల్ టవర్ వద్ద గత 20 రోజులుగా ట్రాలీని పార్క్ చేస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం ట్రాక్టర్ పనుల పూర్తి కావడంతో పోయి వచ్చి తిరిగి ఇదే ప్రాంతంలో రాత్రి సమయంలో పార్క్ చేసి వెళ్లాడు. మంగళవారం ఉదయం వచ్చి చూసేసరికి ట్రాక్టర్ ,ట్రాలీ లుకనబడలేదు. గుర్తుతెలియని దుండగులు ట్రాక్టర్, ట్రాలీని దొంగతనం చేశారని బాధితుడు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ గోపాల్ రావు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# మాదిగల మహా జననేత మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం



**మఠంపల్లి జనవరి 28 ప్రజాజ్యోతి**

ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాల నిర్విరామంగా పోరాటం చేస్తూ,సామాజిక ఉద్యమంలో భాగంగా అనేక పోరాటాలు చేసి, భారత ప్రభుత్వం చే పద్మశ్రీ అవార్డు ను అందుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఎంజెఎఫ్ ,ఎంఈఎఫ్,ఎంఎస్పి సంఘాలతో పాటు, పాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మఠంపల్లి ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వం చే పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత 30వ సంవత్సర కాలంలో ఎన్నో ఓడు దురుకులు ఎదుర్కొంటూ సుప్రీంకోర్టు చే వచ్చిన ఎస్సీ వర్గీకరణను భారతదేశంలోని రాష్ట్రాలు అమలు చేయాలని,సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల తెలంగాణ ప్రభుత్వం వెంటనే జీవోను ఎస్సీ వర్గీకరణ జీవోను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వర్గీకరణ అమలు కోసం ఒత్తిడి చేసేందుకు ఫిబ్రవరి 7న లక్ష డబ్బులు–వెయ్యి గొంతులు అనే నినాదంతో మాదిగల సత్తా చూపించేందుకు సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. సాగర్ మణిహారం కు దీటుగా మాదిగ డప్పుల దండోరా ను నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం నికి కనువిప్పు కలిగేలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ,ఉపకులాల సత్తా చాటుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు ఇరుగు ప్రభు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూరి బాబు,మాజీ ఎంపిటిసి ప్రభుదాస్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతంగి జోజి, కొత్తపల్లి శౌరి,అమరారపు ప్రవీణ్,మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పొట్టే పంగు మట్టయ్య,ఎంజెఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు,జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్,జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి,నియోజకవర్గ ఎంజిఎఫ్ అధ్యక్షులు బయ్యారపు రవీందర్, జిల్లా నాయకులు కాంపాటి సందీప్, నియోజకవర్గ కోశాధికారి రుద్రపంగు శాం,పిఎసిఎస్ మాజీ చైర్మన్ దైద రాయల్, మాజీ సర్పంచ్ కొత్తపల్లి కృపానందం,సీనియర్ నాయకులు చిలక గురవయ్య,దేవపంగు ప్రసాద్,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వస్కుల జయరాజు,ఎంఈఎఫ్ మండల అధ్యక్షులు చిన్నపంగు విజయ్,ఎంజెఎఫ్ మండల అధ్యక్షుడు పల్లె.సుధాకర్,సైదయ్య,మంగయ్య, కూరాకుల నరసయ్య, ఆరాల అంజి, కొత్తపల్లి కుమార్, మీసేవ రాంబాబు, బోస్ బాబు,విహెచ్పిఎస్ సైదులు,వివిధ మాదిగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.